క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేస్తున్న దృశ్యం

కందుకూరు: ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామానికి చెందిన సుదర్శి వెంకటేశ్వర్లు శస్త్ర చికిత్సకు అవసరమైన నగదు కోసం ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు రూ.10 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును మంగళవారం లబ్ధిదారుడు వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ అందజేత



వికలాంగురాలికి ట్రై సైకిల్ అందజేస్తున్న దాత

పొమూరు: మండలంలోని కోడిగుంపల గ్రామానికి చెందిన పరుచూరి సుధారాణికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ అందజేశారు. సంస్థ అధ్యక్షుడు పోలక తిరుపతిరెడ్డి, వెండిదండి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కసుకుర్తి సుందరరావుకు ఘన నివాళి



మాట్లాడుతున్న మల్లవరపు రాఘవరెడ్డి

టంగుటూరు: మండలంలోని అనంతవరం గ్రామ మాజీ సర్పంచి కసుకుర్తి సుందరరావు ద్వితీయ వర్ధంతి కుటుంబ సభ్యులు, ఆత్మీయ నడుమ మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుందరరావు చిత్ర పటానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనకు వైఎస్సార్ సీపీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. అనంతవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పలపాటి సుబ్బరాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉపాధి హామీ గ్రామ సభలు



మాట్లాడుతున్న డ్వామా విజిలెన్స్ అధికారి ఝాన్సీరాణి

టంగుటూరు: మండలంలోని 18 గ్రామాల్లో గురువారం నుంచి ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు నిర్వహిస్తామని జిల్లా డ్వామా విజిలెన్స్ అధికారి ఝాన్సీరాణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ సమావేశం నిర్వహించారు. కన్వర్జెన్స్ డిపార్ట్‌మెంట్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్ఎస్‌ఏ శాఖలు 2022–23లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5.70 కోట్లతో చేపట్టిన పనులపై గ్రామ సభలో చర్చించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీడీ వెంకటస్వామి, ఏపీఓ సుభాషిణి, ఈసీ, టీఏలు, ఫీల్డు అసిస్టెంట్లు, ఆ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

19న దద్దాల పరిచయ కార్యక్రమం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం ఈ నెల 19న సోమవారం స్థానిక పవిత్ర కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయ ప్రతినిధి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్, ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆరు మండలాల సొసైటీ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ వివిధ విభాగాల, కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం రూ.3.10 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దద్దాల నారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పేదోడికి ఖరీదైన వైద్యాన్ని అందించాలనే ఉన్నత లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వైద్యం అందక ఏ ఒక్కరూ నష్టపోకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష లాంటి అనేక పథకాలు పేదలకు ఎంతో భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, వేయించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేసుకోవాలన్నారు. తొలుత కృష్ణామాచారికి రూ.70,000, మూలే కోటయ్యకు రూ.1,20,000, సగటి ఈశ్వరమ్మకు రూ.1,20,000 చెక్కును పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గఫార్ చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఓకే రెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యాల జఫన్య, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, పార్టీ మండల అధ్యక్షుడు జి.బొర్రా రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ధీమా



దాసరిపల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సందీప్



వైద్యశిబిరంలో మెడికల్ కిట్లు అందజేస్తున్న డాక్టర్, నేతలు



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి ధీమానిస్తోందని డాక్టర్ హోమద్యుతి, డాక్టర్ మహేష్ అన్నారు. మండలంలోని రేగులచలక సచివాలయ ప్రాంగణంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల నిర్వహణతో కార్పొరేట్ వైద్యసేవలను పేదలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుకింద ఇకపై రూ.25 లక్షల వరకు వైద్యసేవలు పొందవచ్చన్నారు. వైద్యులు డాక్టర్ హోమద్యుతి, ఎ.భరత్‌కుమార్, గద్దే హేమసుధ, డాక్టర్ మహేష్ 324 మందికి వైద్యపరీక్షలు ఉచితంగా మందులు పంపిణీచేశారు. పీఎస్ షేక్.నాయబ్‌రసూల్, సీహెచ్ఓ ఆవుల మురళి, ఎంఎల్‌హెచ్‌పీ శైలజ, శేషమ్మ, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత, డాక్టర్ సందీప్ అన్నారు. మండలంలోని దాసరిపల్లి సచివాలయ పరిధిలో దాసరిపల్లిలో రెండోవ విడత జగనన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ కె.లలిత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవానికి గ్రామీణ స్థాయి నుంచే కార్పొరేట్ వైద్యం అందించాలన్న ఉద్దేశంతోనే జగనన్న వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు. శిబిరంలో 350 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ సందీప్ తెలిపారు. ఎంపీడీఓ కె.లలిత, సర్పంచ్ భవనం క్రిష్టారెడ్డి, డాక్టర్ సందీప్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

మద్రిపూడి: ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు సూచించారు. మండలంలోని జువ్విగుంట సచివాలయం ఆవరణలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురైన వారు మెడికల్ క్యాంపును ఉపయోగించుకోవాలని చెప్పారు. వైద్య శిబిరంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి తేజ, ఎంపీటీసీ కముజుల బ్రహ్మారెడ్డి, సర్పంచ్ రావులపల్లి సుమలత, నరసింహారావు ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, 108, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై అప్రమత్తంగా ఉండాలి



కేజీబీవీలో ఫ్లోరోసిస్‌పై నివారణపై వివరిస్తున్న డాక్టర్ అనిల్‌కుమార్

సీఎస్‌పురం(పామూరు): ఫ్లోరోసిస్‌పై అప్రమత్తంగా ఉండాలని ఒంగోలుకు చెందిన ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. సీఎస్‌పురం కేజీబీవీతో పాటు స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం ఫ్లోరోసిస్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ ఫ్లోరోసిస్ సోకిన వారి గురించి వివరించారు. ఫ్లోరోసిస్‌కు దూరంగా ఉండేందుకు ఐరన్, కాల్షియం ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్కూల్ సర్వే, కమ్యూనిటీ సర్వే నిర్వహించారు. డాక్టర్ సందిరెడ్డి మురళి, కేజీబీవి ఎస్ఓ షేక్.రేష్మ, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీరామలక్ష్మీకాంతమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: ఎన్నికలకు సిద్ధం కావాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల్లో బుధవారం నుంచి పర్యటిద్దామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలుపించుకోవాలని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన దద్దాల నారాయణయాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలుపించుకోవాలని ప్రజలకు కోరుదామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రామన మహాలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, కె.వెంకట్రామయ్య, మారం వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు డి.జనార్దన్, స్వప్న పాల్గొన్నారు.

గృహసారథుల కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

కందుకూరు: ఇటీవల కాలంలో పలు కారణాలతో మృతి చెందిన వైఎస్సార్ సీపీ గృహసారథుల కుటుంబాలను ఆదుకునేందుకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ముందుకు వచ్చారు. ఆర్థికంగా భరోసా కల్పించేందుకు తన సొంత నిధులను పార్టీ నాయకుల ద్వారా మంగళవారం ఆయా కుటుంబసభ్యులకు అందించారు. పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ సచివాలయం గృహసారథి పారాబత్తిన మాధవరావు, శ్రీరామకాలనీకి చెందిన కలిశెట్టి బాలకోటయ్య, కేసరిగుంట కాలనీకి పోట్లూరి నాగభూషణం, సంతోష్‌నగర్‌కు చెందిన అమీర్‌బాషాలు ఇటీవల మరణించారు. వీరి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.75వేల చొప్పున ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆర్థికసాయం అందించారు. జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సూరం వేణుగోపాల్‌రెడ్డి, పాశం కొండయ్య, సచివాలయ కన్వీనర్లు పిడికిటి శంకర్, షేక్ బాబ్‌జాన్, దేవరకొండ ఆదిలక్ష్మి, షేక్ షాహుల్ హమీద్, తలారి ప్రసన్నకుమారి, షేక్ నాసిర్, నయీమ్, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు వలంటీర్ల సమావేశం

సింగరాయకొండ(మద్రిపూడి): సింగరాయకొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం సాయంత్రం 4 గంటలకు గ్రామ వలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాల గ్రామ వలంటీర్లు పాల్గొంటున్న ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



మాలపాడులో కుష్టుపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పొన్నలూరు: కుష్టు వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డీపీఎంఓ దామా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని మాలపాడు కేజీబీవీ పాఠశాలలో బుధవారం కుష్టు వ్యాధిపై గ్రామస్తులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం డీపీఎంఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. శరీరంపై మచ్చ ఏర్పడి స్పర్శ లేకుండా ఉన్నట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బహుళ ఔషధ చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో డీపీఎంఓ డి.శ్రీనివాసురెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ జి.శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో ఎంఎన్ఎం విద్యార్థుల ప్రతిభ

కనిగిరి రూరల్: ఆంధ్రకేసరి యూనివర్శిటీ పరిధిలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ సెమిస్టర్ ఫలితాల్లో బైపీసీ అగ్రికల్చర్‌లో జీసీఅండ్ వైపీఎస్(ఎంఎన్ఎం) విద్యార్థినులు ప్రతిభ చాటారు. బద్దెపూడి నేహాదాస్ యూనివర్శిటీ ఫస్ట్, మీరంపల్లి స్వాతి సెకండ్ స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపాల్ వి.రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు. వీరిని కరస్పాండెంట్లు ఏలూరి సుబ్బారావు, ఏలూరి నరేన్ చౌదరి, అధ్యాపకులు అభినందించారు.

వైష్ణవీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభను చాటారు. బీఎస్సీ జువాలజీ నందు మితుకుల్ల విజయలక్ష్మి 185 మార్కులు, బీఎస్సీ బాటనీలో నారబోయిన గాయత్రీ 172 మార్కులు, బీఎస్సీ కంప్యూటర్‌లో గొరిగె మానిక 173 మార్కులు, బీసీఏలో డి.వెంకట పూజిత 153 మార్కులు, బీకాంలో కామిరెడ్డి శైలజ 141 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ రామన విజయ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

వల్లూరమ్మ ఆలయానికి రూ.29.17 లక్షల ఆదాయం



బహిరంగ వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ దేవస్థానానికి సంబంధించిన వివిధ దుకాణాలు, ఐటంలకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించినట్లు ఈఓ రమేష్ తెలిపారు. వేలం ద్వారా ఆలయానికి రూ.29,17,000 ఆదాయం సమకూరిందని వెల్లడించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ పరిశీలకులు సీహెచ్ వేణుగోపాలరావు, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలే శ్రీనివాసులు, వేలం పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాత



ప్రదర్శిస్తున్న కళజాత

కందుకూరు రూరల్: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించేతత్వాన్ని పెంచడానికి ఉద్దేశించిన కళాజాత ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సైన్స్ కళాజాత ప్రదర్శనను స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా జాత కన్వీనర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు మురళీధర్ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో అశాస్త్రీయ ధోరణులు పెరిగిపోతున్నాయని, పరావరణ కాలుష్యం అధికమవుతుందన్నారు. సాంకేతిక విజ్ఞానం యువతను పెడదోవ పట్టిస్తుందన్నారు. వీటిని వ్యతిరేకంగా జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందన్నారు. పిల్లల్లో ప్రశ్నించేతత్వం పెంచడమే జన విజ్ఞాన వేదిక లక్ష్యమన్నారు. రాష్ట్ర నాయకులు త్రిమూర్తులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, కార్యదర్శి కృష్ణకుమార్, విద్యావిభాగ కన్వీనర్ జీవీ.మాల్యాద్రి, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు విప్రనారాయణ, మహల్యారావు, జేవీవీ నాయకులు శరత్, చిత్తారు వెంకటేశ్వర్లు, నర్సింగరావు పాల్గొన్నారు.

గురుకులాలో దరఖాస్తుల ఆహ్వానం

ఉలవపాడు: రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలలో 5వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ రాము తెలిపారు. ఉలవపాడు పరిసర ప్రాంతాల్లోని సింగరాయకొండ, పెదపవని, కొండపి, చీమకుర్తి పాఠశాలల్లో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 23 లోగా దరకాస్తులు చేయించుకోవాలని కోరారు.

పాలపిట్ట పోస్టర్ ఆవిష్కరణ



పాలపిట్ట పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: ప్రముఖ రచయిత కిశోర్ రచించిన పాలపిట్ట దీర్ఘ కావ్యం పుస్తక ఆవిష్కరణ ప్రచార వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు ప్రాంతం చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక, తాత్విక, ఆధ్యాత్మిక వైభవాన్ని వివరిస్తూ కిశోర్ రచించిన పాలపిట్ట దీర్ఘకావ్యం ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఎంతో గొప్ప చారిత్రక నేపథ్యాన్ని చాకచక్యంగా రచయిత తన దీర్ఘకావ్యం ద్వారా చెప్పడం అభినందించదగ్గ విషయమన్నారు. జాషువా సాహిత్య, సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన పాలపిట్ట దీర్ఘకావ్యం పుస్తకాన్ని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిస్తామని చెప్పారు. నాయకులు కొండూరి వసంతరావు, సూరం వేణుగోపాల్‌రెడ్డి, రిటైర్డు రెవెన్యూ అధికారి ఎంవీ రమణ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కొత్తూరి హరి కోటేశ్వరరావు, దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు, ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్‌బోధి, ఏఏడీ మాజీ అధ్యక్షుడు గేరా చిరంజీవి, సీనియర్ అసిస్టెంట్ చంద్ర, రచయిత ముప్పవరపు కిశోర్ పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రజల్లో సంతోషం



వెలిగండ్లలో మాట్లాడుతున్న ఎంపీపీ రామన మహాలక్ష్మి

వెలిగండ్ల: నవరత్నాల పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేదల సంక్షేమమే పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాల ఉనికి కోల్పోయాయని, విద్య కుంటుపడిందని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. ఏపీఓ శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ ఉపాధి పథకం ద్వారా గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను చేపట్టామని, ప్రతి కూలీకి పని కల్పించామన్నారు. వెలిగండ్ల పీహెచ్‌సీ డాక్టర్ పి.నాగమౌనిక మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వైద్యం అందిస్తున్నామన్నారు. ఎంపీడీఓ రామచంద్రరావు, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ పొలా సుబ్రహ్మణ్యం, ఎంఈఓ దాసుప్రసాద్, నాయకులు వై నాగూర్‌యాదవ్, ఎంపీటీసీ డి.జనార్దన్‌రెడ్డి, స్వప్న, పి.నాగేశ్వరరావు, రమణమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



వార్డులో పర్యటిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ దేవరాజ్‌లతో కలిసి పర్యటించారు. స్థానికులు నీటి సమస్య, పారిశుధ్య సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం చైర్మన్ గఫార్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నీటి సమస్య తీవ్రతగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి ఎద్దడి ఉంటే ఏరియాలను గుర్తించి తక్షణ చర్యలుగా ప్రణాళికలు తయారు చేయాలని ఏఈ కోటేశ్వరరావు ఆదేశించారు. పారిశుధ్య సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ షరీఫుద్దీన్, మన్సూర్, స్థానిక నాయకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జామాయిల్ తరలిస్తున్న లారీ సీజ్

పామూరు: అక్రమంగా జామాయిల్ తరలిస్తున్న లారీని సీజ్ చేసి అందులోని 5 టన్నుల జామాయిల్ కర్రలను స్వాధీనం చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. మండలంలోని దూబగుంట్ల సమీపంలో అగ్రిగోల్డ్‌కు చెందిన జామాయిల్ తోటలోని కర్రలను కొట్టించి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థానిక వీఆర్ఓ శివప్రసాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. స్పందించిన హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి 5 టన్నుల జామాయిల్ కర్రలు, తరలించేందుకు సిద్ధంగా ఉన్న లారీని సీజ్‌చేసి కేసునమోదుచేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

బీఎల్ఓలు విధులు సక్రమంగా నిర్వర్తించాలి



బీఎల్ఓలతో మాట్లాడుతున్న తహసీల్దార్ రవిబాబు

ఉలవపాడు: బీఎల్ఓలు విధులు సక్రమంగా నిర్వర్తించాలని తహసీల్దార్ రవిబాబు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాను పరిశీలన చేయాలన్నారు. అందులో మరణించిన వారు, డబుల్ ఓటు ఉన్నవారు, శాశ్వతంగా గ్రామాల్లో లేని వారిని గుర్తించి ఫారం 7 పంపించి వాటిని తొలగించేలా చూడాలన్నారు. కొత్తగా ఓటు కావాల్సిన వారికి ఫారమ్ 6 తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ క్లెయిమ్‌లు ఉంటే వాటిని సకాలంలో విచారణ నిర్వహించి సూపర్‌వైజర్లకు అందచేయాలని తెలిపారు. విధులు తెలుసుకుని బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. డీటీ వీరయ్య, సూపరింటెండెంట్ రాము, సర్వేయర్ శ్రీనివాసులు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు సేవలు మరువలేనివి



సరోజినీనాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పామూరు: దేశ స్వాతంత్రోద్యమంలో సరోజినీ నాయుడు సేవలు మరువలేనివని ఎంపీయూపీ పాఠశాల హెచ్ఎం షేక్ మహబూబ్‌బాషా అన్నారు. మండలంలోని నర్రమారెళ్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం సరోజినీ నాయుడు జయంతి వేడుకలు హెచ్ఎం షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు చిత్రపటానికి హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు తోట రమేష్, బి.కోటేశ్వరరావు, ఎస్వీ ప్రసాద్, డి.నాగేశ్వరరావు, ఈ వెంకటేశ్వరరావు, నెల్లూరి నీరజ, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై అప్రమత్తంగా ఉండండి



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ కిషోర్‌బాబు

సింగరాయకొండ(మద్రిపూడి): మండలంలో శాంతిభద్రతలపై అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఒంగోలు డీఎస్పీ కిషోర్‌బాబు సూచించారు. సింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు పరిశీలించి రౌడీషీటర్ల వివరాలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. డీఎస్పీ వెంట సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై టి.శ్రీరామ్ వెంట ఉన్నారు.